క్లుప్తంగా

అంకాళమ్మ దేవతకు పొంగళ్లు


విశేషాలంకరణలో అమ్మవారు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని ఆలత్తూరు గ్రామ దేవత అంకాళమ్మకు మంగళవారం గ్రామస్తులు పొంగళ్లు పెట్టారు. ఉదయం అమ్మవారిని పాలు, పవిత్ర జలాలతో అభిషేకించి, పూలతో అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు పొంగళ్లు నివేదించి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. ఏటా జనవరి నెలలో అమ్మవారికి పొంగళ్లు పెట్టడం అనవాయితీ అని గ్రామ పెద్దలు తెలిపారు.


అమ్మవారి ఊరేగింపు

ముక్కంటి సేవలో దర్శకుడు కృష్ణారెడ్డి


రాహుకేతు పూజల్లో ఎస్వీ కృష్ణారెడ్డి

శ్రీకాళహస్తి: శ్రీజ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం సినీ దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా ఆయన ప్రత్యేక రాహుకేతు పూజలను చేయించుకున్నారు. అనంతరం స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. వేదపండితులు ఆయనను ఆశీర్వదించి, జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

ప్రతిభా పురస్కారానికి ఎంపిక


సురేష్

శ్రీకాళహస్తి : రాష్ట్రస్థాయి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రతిభా పురస్కారానికి శ్రీకాళహస్తి మండలం ఊరందూరు ఉన్నత పాఠశాల సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు కూనాటి సురేష్ ఎంపికయ్యారు. సాంఘికశాస్త్రంలో పాఠ్య పుస్తక రచన, డిజిటల్ విద్య, ఉపాధ్యాయులకు శిక్షణ, కరదీపికల రూపకల్పన తదితరాలు సులభశైలిలో బోధించేందుకు ఉపాధ్యాయులకు ఎంతగానో ఉపకరిస్తున్నాయి. సాంఘిక శాస్త్రానికి ఆయన చేసిన సేవలను గుర్తించి నిర్వాహకులు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈనెల 26న రిపబ్లిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరులో ఈ అవార్డును అందుకోనున్నారు.

కులగణన సర్వే వేగవంతం


మాట్లాడుతున్న ఎంపీడీఓ సాయిపల్లవి

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో కులగణన సర్వేను వేగవంతంగా చేయాలని ఎంపీడీఓ సాయిపల్లవి తెలిపారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని 28 గ్రామ పంచాయతీల గ్రామ సచివాలయాల సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, వీఆర్ఓలతో కులగణనపై సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సర్వేను సచివాలయాల సిబ్బంది వలంటీర్లతో పక్కాగా నిర్వహించాలన్నారు. కుటుంబ సభ్యులు చెప్పిన కులం మాత్రమే నమోదు చేయాలని, కులానికి సంబంధించిన ఆధారాలు అడకూడదని తెలిపారు. సర్వే పూర్తయిన తరువాత ఈకేవైసీ, బయోమెట్రిక్, తప్పనిసరిగా చేయాలన్నారు. పది రోజుల లోపు సర్వేను పూర్తి చేయాలని తెలిపారు. ఏఓ త్రివిక్రమ్‌రావు, ఈఓపీఆర్‌డీ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు


బహుమతి అందుకుంటున్న విద్యార్థినులు

సత్యవేడు: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో 2022–23 10వ తరగతి మండల, పాఠశాల టాపర్స్‌కు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ మార్కులు పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఎంఈఓ కె.రవి, ఎంఈఓ–2 ఉషా, పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి జే. పాండురంగయ్య, గౌరవ అధ్యక్షుడు సి.నాగేశులు, హెచ్ఎం భారతి, అసిస్టెంట్ ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం


శ్రీకాళహస్తి : వైద్య శిబిరంలో మందులు అందజేత

శ్రీకాళహస్తి: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరమని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని అమ్మపాళెంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేదలందరికీ మంచి వైద్యం అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చారన్నారు. అనంతరం శిబిరానికి వచ్చిన వారికి వైద్య సిబ్బంది పరీక్షలు చేసి మందులు అందజేశారు. వలంటీర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం

ఏర్పేడు: జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని ఎంపీడీఓ గిడ్డయ్య అన్నారు. మంగళవారం మండలంలోని వికృతమాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. 287 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ రుక్మిణి, డాక్టర్ నాగరాజు, నాయకులు రామ్మూర్తి, గెరటారెడ్డి, యల్లప్పరెడ్డి, ఢిల్లీబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణవనం మండలంలో..

నారాయణవనం: మండలంలోని ఎరికంబట్టు సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష రెండో విడత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య పరీక్షలు చేసుకున్న వారికి కిట్లను అందజేశారు. 150 మంది వైద్య పరీక్షలను చేయించుకున్నారని వైద్యాధికారి రాఘసుధ, సీహెచ్‌వో శ్రీనివాసులు తెలిపారు. ఎరికంబట్టు, తిరువట్యం సర్పంచ్‌లు సుబ్బలక్ష్మి, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

నాగలాపురం మండలంలో..

నాగలాపురం: మండలంలోని కృషాపురం గ్రామ సచివాలయం పరిధిలోని ఎంపీపీ పాఠశాలలో మంగళవారం మండల వైద్యాధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష –2 శిబిరాన్ని నిర్వహించారు. 354 మందికి పలు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. తిరుపతి రుయా ఆస్పత్రి ప్రత్యేక వైద్య నిపుణులు వైద్య సేవలు అదించారు. సర్పంచ్ మహేంద్రన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పిచ్చాటూరు మండలంలో..

పిచ్చాటూరు: మండలంలోని గోవర్ధనగిరి సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష –2 వైద్య శిబిరం నిర్వహించారు. 318 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ హమీద్ తెలిపారు. చిన్నపిల్లల స్పెషలిస్ట్ డాక్టర్ భార్గవ్, జనరల్ సర్జన్ డాక్టర్ పూజ, పీహెచ్‌సీ డాక్టర్లు హమీద్, మునిచరిత్ర సేవలు అందించారు. 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కె.వెంకటచలపతిరాజు, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి గజేంద్ర, ఎంపీటీసీ సభ్యుడు రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కేవీబీపురం మండలంలో..

కేవీబీపురం: మండలంలోని కండ్లూరు సచివాలయం పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య మాట్లాడుతూ సురక్ష కార్యక్రమం ద్వారా పేదల ఇంటి ముంగిటే వైద్య సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం శిబిరానికి విచ్చేసిన వారికి వైద్య సిబ్బంది పరీక్షలు చేసి మందులు అందజేశారు. నాయకులు నందకుమార్, లాల్‌బాబుయాదవ్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, ఎంపీడీఓ రామచంద్ర, సర్పంచ్‌లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.


పిచ్చాటూరు: కిట్ల పంపిణీ


నారాయణవనం : కిట్లను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

సిపాయి భరోసా అందజేత


రేణిగుంట: సరుకులు అందజేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి

రేణిగుంట: మండలంలోని జీపాళెం పంచాయతీ నల్లపాళెంలో మంగళవారం గురుస్వామినాయుడు, గురవమ్మ కుటుంబాలకు సిపాయి భరోసా సాయం అందింది. ఇటీవల గురుస్వామినాయుడు, గురవమ్మ మృతి చెందడంతో వారి కుటుంబీకులకు 40 రకాల నిత్యావసర సరుకులతో కూడిన కిట్‌కు సిపాక్షి భరోసా కింద ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అందజేశారు. సర్పంచ్ బత్తెమ్మ, డాక్టర్ బాబు, బత్తిరెడ్డి, గురవారెడ్డి, రామ్మూర్తినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏర్పేడులో..

ఏర్పేడు : మండలంలోని ఆమందూరు బీసీ కాలనీకి చెందిన వల్లెమ్మ(46) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. మంగళవారం ఆ కాలనీకి కాలనీకి వెళ్లి తన ఆధ్వర్యంలో నడుస్తున్న సిపాయి భరోసా కింద ఏడాదికి సరిపడే 41 రకాల నిత్యావసర సరకులను ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం అందజేశారు.

ఎమ్మెల్యే చొరవతో చెరువులకు నీరు


సబ్‌కెనాల్ ద్వారా నీటిని విడుదల చేస్తున్న పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి: ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి చొరవతో తొట్టంబేడు మండలం కంచనపల్లె, బోనుపల్లె చెరువులకు తెలుగుగంగ నీటిని విడుదల చేశారు. మంగళవారం ఎమ్మెల్యే కుమార్తె, వైఎస్సార్ సీపీ నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి నీటిని విడుదల చేశారు. ఈ రెండు గ్రామాల చెరువుల్లో పంటలకు సరిపడా నీరులేక చివరిదశలో ఎండబెట్టుకోవాల్సి వస్తోందని ఇటీవల రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సూచనల మేరకు పవిత్రారెడ్డి తెలుగు గంగ అధికారులను సంప్రదించి మాట్లాడారు. పంటలు ఎండకుండా ఉండేందుకు నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అంజూరు పాళెం వద్ద ఉన్న సబ్ కెనాల్ గేట్లు ఎత్తడం ద్వారా కంచనపల్లె, బోనుపల్లె చెరువులకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా పవిత్రారెడ్డికి రైతులు ఘనస్వాగతం పలికారు. నీటి విడుదలపై హర్షం వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు చంద్రయ్యనాయుడు, శ్రీరాములురెడ్డి, సుధీర్‌రెడ్డి, వెంకటమునిరెడ్డి, ధనుంజయరెడ్డి, గణేష్, గోవిందయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

రోడ్డు పనులకు భూమి పూజ

పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి మంగళవారం భూమిపూజ చేశారు. శ్రీకాళహస్తి–పిచ్చాటూరు తారురోడ్డు నుంచి కాలనీలోకి వెళ్లే ప్రధానరోడ్డు ఇటీవల వర్షాలకు బాగా దెబ్బతిని గుంతలమయంగా మారింది. కాలనీవాసులు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈనేపథ్యంలో ముందుగా తాత్కాలిక మరమ్మతులు చేపట్టేందుకు అవసరమైన పనులకు పవిత్రారెడ్డి భూమి పూజ చేశారు. త్వరలోనే శాశ్వతరోడ్డు నిర్మాణానికి కూడా చర్యలు తీసుకోనున్నట్లు ఆమె వివరించారు.

వరదయ్యపాళెం టీడీపీలో వర్గ విభేదాలు

వరదయ్యపాళెం: వరదయ్యపాళెం తెలుగుదేశం పార్టీలో వర్గ విభేదాలు బహిర్గతమయ్యాయి. కొంతకాలంగా పార్టీలో చాపకింద నీరులా విభేదాలు విస్తరించాయి. మంగళవారం ఆ పార్టీ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ జన్మదినం సందర్భంగా రెండు చోట్ల వేర్వేరుగా జరిగిన వేడుకలతో విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. పార్టీ మండల అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి వ్యవహారశైలిని కమ్మ సామాజిక వర్గం నాయకులు తరచూ వ్యతిరేకిస్తున్నారు. ఇటీవల ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లోనూ రెండు వర్గాలు గొడవపడినట్లు సమాచారం. పార్టీ అధ్యక్షుడు వ్యవహారశైలి మారక పోవడంతో కమ్మ సామాజిక వర్గానికి చెందిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్ ఇంటి బయట ప్రధాన కార్యదర్శి దశరథన్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు జయచంద్రా నాయుడు, చలపతి నాయుడు ఆధ్వర్యంలో వేరుగా జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్టాండ్ వద్ద సింగిల్ విండో మాజీ డైరెక్టర్ పన్నెం నిర్మల్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విభేదాలతో మనస్తాపానికి గురైన పార్టీ మండల అధ్యక్షుడు వేడుకలకు దూరంగా ఉన్నారు. పార్టీ అధికారం కోల్పోయిన నాటి నుంచి యుగంధర్ రెడ్డి మండలంలో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆర్థికంగా అన్నిరకాలుగా భరిస్తూ ఉన్నారు. ఇది మింగుడు పడని కమ్మ సామాజిక వర్గం వివాదాలకు ఆజ్యం పోశారు. ఒక వర్గం జేడీ రాజశేఖర్‌కు, మరో వర్గం ప్రస్తుత నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ హెలన్‌కు అనుకూలంగా ఉన్నారు.

నేటి నుంచి నియోజకవర్గ స్థాయి ఆడుదాం–ఆంధ్రా

శ్రీకాళహస్తి: ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గస్థాయి పోటీలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నట్లు ఆర్డీవో రవి శంకర్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ప్రారంభిస్తారని పేర్కొన్నారు 24న జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పురుషుల, మహిళల వాలీబాల్, ఖోఖో, 25న ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో పురుషుల, మహిళల విభాగాల్లో కబడ్డీ, బ్యాడ్మింటన్, క్రికెట్, 27న పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో పురుషుల విభాగంలో క్రికెట్ పోటీలు ఉంటాయని తెలిపారు.

ఏర్పాట్లపై సమీక్ష

సత్యవేడు: బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహించే ఆడుదాం–ఆంధ్రా పోటీలు విజయవంతం చేయాలని పీడీలను ఎంపీడీఓ చంద్రశేఖర్ కోరారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో క్రీడా పోటీల నిర్వహణపై పీడీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, క్రికెట్‌పోటీల నిర్వహణపై చర్చించారు. క్రీడాకారులకు భోజన వసతి, తాగునీటి వసతి కల్పించాలని సూచించారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న బియ్యపు ఆకర్ష్‌రెడ్డి

శ్రీకాళహస్తి: మండలంలోని పోలి గ్రామానికి చెందిన ఐదు కుటుంబాలకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆర్థిక సాయం చేశారు. గ్రామానికి చెందిన వై.గోపాల్, పెద్దగురవయ్య, పి.వెంకటసుబ్బయ్య, పోలి చిన్నయ్య, టి.సుబ్రహ్మణ్యం అనే వారు ఇటీవల మృతిచెందారు. మంగళవారం ఒక్కో కుటుంబానికి రూ.10వేలు వంతున ఎమ్మెల్యే తన కుమారుడు ఆకర్ష్‌రెడ్డిని పంపి ఆర్థిక సాయం అందజేశారు. అండగా ఉంటామన్నారు. స్థానిక నేతలు వెంకటేశ్వరనాయుడు, పుల్లూరు అశోక్‌రెడ్డి, పోలి గుణ, పోలి వెంకటేశ్వర్లు, పోలి జనార్దన, పోలి మోహన, రేపల్లె మల్లికార్జున, శేఖర్ పాల్గొన్నారు.

నేతాజీకి ఘన నివాళి


నేతాజీకి నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని బాబుఅగ్రహారం పురపాలకసంఘ ఉన్నత పాఠశాలలో మంగళవారం సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏపీజే అబ్దుల్ కలాం స్కౌట్ ట్రూప్ విద్యార్థులు నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్కౌట్ మాస్టర్ యోగానంద మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ సేవలను వివరించారు.

నేడు జగనన్నకు చెబుదాం

వరదయ్యపాళెం: ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం జగనన్నకు చెబుదాం మండల స్థాయి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సుబ్రమణ్యం రాజు తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. మండలంలోని ప్రజలు వినతుల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. సుదీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను విన్నవించుకోవచ్చని వివరించారు.

కంటి అద్దాల పంపిణీ



ఏర్పేడు: మండలంలోని కోబాకలో మంగళవారం సర్పంచ్ సుబ్బమ్మ ఆధ్వర్యంలో కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఇటీవల పంచాయతీ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. 32 మందికి స్పెషలిస్ట్‌లు పరీక్షలు నిర్వహించారు. వీరిలో 23 మందికి కంటి అద్దాల కోసం డాక్టర్లు ప్రభుత్వానికి నివేదికను అందించారు. మంగళవారం ప్రభుత్వం నుంచి వచ్చిన కంటి అద్దాలను లబ్ధిదారులకు అందజేశారు. వైఎస్సార్ సీపీ మండల నాయకుడు చెంగల్‌రాయులు పాల్గొన్నారు.

టౌన్ బ్యాంకు ఖాతాదారులకు మరిన్ని సేవలు

- ఫిబ్రవరి నుంచి ఆదివారం పనిచేస్తుంది
- బ్యాంకు ఛైర్మన్ సురేష్

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఖాతాదారులకు మరిన్ని సేవలను అందించనుందని ఛైర్మన్ శెట్టిపల్లి సురేష్ తెలిపారు. మంగళవారం టౌన్‌బ్యాంకు సమావేశ మందిరంలో ఖాతాదారులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ 1921 నుంచి 103 సంవత్సరాలుగా పుర ప్రజలు, సభ్యులు, ఖాతాదారులకు బ్యాంకు విశిష్ట సేవలందిస్తోందన్నారు. మరింత ఉత్తమ సేవలను అందించడానికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనల మేరకు ఖాతాదారుల సౌకర్యార్థం పలు నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 1 నుంచి ప్రతి ఆదివారం బ్యాంకు పనిచేస్తుందన్నారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సాయంత్రం 4 నుంచి రాత్రి 8గంటల వరకు బ్యాంకు పనిచేస్తుందన్నారు. శుక్రవారం బ్యాంకుకు సెలవని తెలిపారు. 2000 సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న డివిడెండ్ 2021–22 సంవత్సరానికి 8శాతం వడ్డీ సభ్యుల సేవింగ్స్ ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచి మంజూరు చేసే అడుమాన అప్పులపై వడ్డీని 15 నుంచి 12 శాతానికి తగ్గించినట్లు, బంగారు అప్పులపై 9శాతం వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 1 నుంచి సేవింగ్స్ ఖాతాలపై 6శాతం వడ్డీ చెల్లించనున్నట్లు చెప్పారు. ఇక బ్యాంకు అందిస్తున్న సేవలను వివరించారు.


మాట్లాడుతున్న ఛైర్మన్ సురేష్

కుక్కల బెడద



బుచ్చినాయుడుకండ్రిగ: మండలకేంద్రంలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా సంచారిస్తు గ్రామస్తులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. ఇప్పటికే పలువురు కుక్కకాట్లకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమర్థవంతంగా ఓటర్ల జాబితా

- సత్యవేడు నియోజవర్గ ఓటర్లు 2,11,378 మంది
- ఈఆర్ఓ శ్రీనివాసులు


సమావేశంలో మాట్లాడుతున్న ఈఆర్ఓ శ్రీనివాసులు

సత్యవేడు: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సమర్థవంతంగా ఓటర్లు జాబితాను రూపొందించామని ఈఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.శ్రీనివాసులు చెప్పారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీనాయకులతో నిర్వహించిన సమావేశంలో సత్యవేడు నియోజకవర్గ ఓటర్ల జాబితా వివరాలను ఆయన వెల్లడించారు. నియోజవర్గంలో 279 పోలింగ్ కేంద్రాల పరిధిలో 2,22,378 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. వీరిలో పురుషులు1,02,568 మంది కాగా మహిళా ఓటర్లు 1,08, 797 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 13 మంది ఉన్నట్లు వివరించారు. మండలాల వారీగా బుచ్చినాయుడుకండ్రిగ 25,786 మంది, వరదయ్యపాళెం 36,547, కేవీబీపురం 33,030, నారాయణవనం 27,671, పిచ్చాటూరు 24,486, నాగలాపురం 26,215, సత్యవేడులో 37,643 మంది ఓటర్లు ఉన్నారన్నారు. నూతన ఓటర్లు జాబితాను రాజకీయపార్టీలకు ఇస్తామని తెలిపారు. ఆన్‌లైన్ ఓటర్ల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. తహసీల్దార్ జరీనా, డీటీ రవిచంద్ర, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుశీల్ కుమార్ రెడ్డి, బీజేపీ నాయకులు ప్రతాప్, మునికృష్ణయ్య, తెలుగుదేశం నాయకులు డాక్టర్ హెలన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ట చరిత్రాత్మకం

ఏర్పేడు: విజయవాడలో అంబేడ్కర్ భారీ విగ్రహాన్ని ఆవిష్కరించడం చరిత్రాత్మకమని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. మండలంలోని పలు దళిత సంఘాల నాయకులు మంగళవారం విజయవాడలోని అంబేడ్కర్ విగ్రహాన్ని సందర్శించారు. విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. సీఎం దళితుల పక్షపాతిగా వ్యవహరిస్తున్నట్లు కొనియాడారు. నాయకులు ఐతేపల్లి గురునాథం, శ్రీవరం సునీల్, ప్రసాద్, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా పంపిణీ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కాంపాళెం పంచాయతీ దళితవాడకు చెందిన నాగరాజు కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందించారు. నాగరాజు అనారోగ్యంతో మృతి చెండడంతో వైఎస్సార్ బీమా సాధారణ మరణానికి సంబంధించి రూ. 10 వేల తక్షణ సాయాన్ని సర్పంచ్ మాచాలమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ దుర్గ, మునిరాజా మంగళవారం అందజేశారు. మిగిలిన రూ.90 వేలు నామిని అంకమ్మ అకౌంట్‌లో జమ అవుతుందని తెలిపారు.

క్రికెట్‌లో సత్తా చాటండి

కేవీబీపురం: ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రికెట్ పోటీల విజేత పెరిందేశం జట్టుకు ప్రభుత్వం అందించిన ప్రొఫెషనల్ క్రికెట్ కిట్టును మంగళవారం అందించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గవర్లకృష్ణయ్య, నాయకుడు నందకుమార్ మాట్లాడుతూ పెరిందేశం జట్టు నియోజకవర్గ స్థాయిలో కూడా ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నేతలు రమేష్, డేవిడ్, ఆరుల్, మండల అధికారులు అలీ, సురేష్ పాల్గొన్నారు.


కిట్ అందిస్తున్న అధికారులు, నేతలు

రాళ్లపల్లి బహుముఖ ప్రజ్ఞాశాలి

తిరుపతి(కల్చరల్)/తిరుపతి సిటీ: సంగీత, సాహిత్య రంగాల్లో రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఆయన మనవరాలు, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖ విభాగాధిపతి ఆచార్య రాళ్లపల్లి దీప్త తెలిపారు. మంగళవారం సాయంత్రం టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు, హిందూ ధార్మిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ 131వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆచార్య దీప్త అధ్యక్షోపన్యాసం చేస్తూ రాళ్లపల్లి వారికి సంగీతం, సాహిత్యం రెండు కళ్లు లాంటివని చెప్పారు. అన్నమయ్య రాగిరేకుల్లోని సాహిత్యాన్ని చక్కగా అర్థం చేసుకుని వెలుగులోకి తీసుకువచ్చారని వివరించారు. ప్రముఖ వక్త రాళ్లపల్లి ప్రద్యుమ్న మాట్లాడుతూ అనంతకృష్ణశర్మ స్వరపరిచిన 120 అన్నమయ్య కీర్తనలను 1952లో మొదటి సంపుటం,1956లో రెండవ సంపుటం ముద్రించినట్లు తెలిపారు. అన్నమయ్య కీర్తనలోని కృతులు, రాగాలు, మాండలికాలు, క్లిష్టమైన పదాలకు అర్థాలతో స్వరపరిచారని వివరించారు. ఉదయం రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ విగ్రహానికి టీటీడీ అధికారులు పుష్పాంజలి ఘటించారు.